The Largest Circulated Telugu Literary Magazine

మే-జూన్, 2011 ₹ 20

# సాహితీ స్రవంతి

సి.పి. బ్రౌన్ అకాడమి



ఈ సంచికలో...


- కవర్ స్టోరీ : జినవల్లభముని ... రవికృష్ణ
- ముఖాముఖి : పద్మశ్రీ ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు
- గురజాడ వెంకట అప్పారావు ... డా॥ పోరంకి దక్షిణామూర్తి
- అన్నమయ్య సంకీర్తనల్లో ... డా॥ యం. గోవిందస్వామి నాయుడు
- కథా కస్తూరి : మహరాజూ యువరాజూ ... ముళ్లపూడి వెంకటరమణ
- మా మేస్టారు : బ్రాహ్మీమయమూర్తి ... డా॥ ఆర్. అనంతపద్మనాభరావు


సాహితీ స్రవంతి
సంపుటి : 3 సంచిక : 3

# సాహితీ స్రవంతి
Sahithi Sravanthi

సాహిత్య పత్రిక

సంపుటి : 3 సంచిక : 3

మే- జూన్, 2011

గౌరవసంపాదకులు
శ్రీరమణ



**సలహా మండలి**

ఆచార్య చేకూరి రామారావు
డా॥ అక్కిరాజు రమాపతిరావు
ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి
శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి
ఆచార్య జొన్నలగడ్డ వేంకటేశ్వరశాస్త్రి
శ్రీ మల్లాది హనుమంతరావు

**ఎడిటోరియల్ వింగ్**

యం. సుబ్బారావు
వై. ఆనంద్
బి. సూర్యకాంతి
వి. అరుణాదేవి
పి. రాజేంద్ర వరప్రసాద్
ఎ. బంగారుబాబు
టి. రాజేంద్రప్రసాద్

**ఆఫీస్ నిర్వహణ**

ఎస్. పద్మజ (9912226079)
డేవిడ్ విల్సన్ (అడ్వర్‌టైజ్‌మెంట్స్) 9849324322



**చందా**

❖ విడి ప్రతి : ₹ 20 / US $ 6

❖ సంవత్సర చందా 1 సం॥ : ₹ 180 / US $ 30
(కొరియర్ చార్జీలతో) 2 సం॥ : ₹ 350 / US $ 57
3 సం॥ : ₹ 500 / US $ 80

చందా ఎం.ఓ/డిడి ద్వారా పంపవచ్చు. చిరునామా:
సి.పి. బ్రౌన్ అకాడమి, 53, నాగార్జున హిల్స్,
పంజగుట్ట, హైదరాబాద్ - 500 082.
ఫోన్ : 040-23423188


## పత్రం పుష్పం

కాలక్రమంలో రుతువులు వాటి ధర్మాలు సైతం మారిపోతున్నాయి. వాటితోపాటు ఎన్నో సందర్భాలూ సమయాలూ మరుగున పడిపోతున్నాయి. అలాంటి వందలాది పదజాలాల్లో "ఏరువాక" ఒకటి. జానపద బ్రహ్మ కొసరాజు రాఘవయ్యచౌదరి "రోజులుమారాయి"లో రాసిన సినిమాపాట లేకపోతే, అసలు ఏరువాక మాటను యీ తరం వినే అవకాశమేలేదు. జ్యేష్ఠశుద్ధ పౌర్ణమిని ఏరువాక పున్నమి అంటారు. ఇది తొలకరి వెంటరావడమో, తొలకరిని వెంటపెట్టుకురావడమో చేస్తుంది. ఇంగ్లీషు క్యాలెండర్ ప్రకారం యీ సంవత్సరం జూన్ 15న ఏరువాక వచ్చింది. వాతావరణం అనుకూలించి ఋతుపవనాలు ముందుకు సాగితే, అప్పటికి తొలకరిస్తుంది. ఆర్థిక సంవత్సరం, విద్యాసంవత్సరం వేర్వేరు సమయాలలో ఆరంభమైనట్లే వ్యవసాయ సంవత్సరం ఏరువాకతో మొదలు అయ్యేది. ఇది యీనాటి మాటకాదు. యుగయుగాలుగా వస్తున్న సంప్రదాయం.

త్రేతాయుగంలో మిథిలానగరం మంగళ తోరణాలతో పచ్చబారింది. భూమిపూజకు దేశమేలే రాజు, జనకరాజర్షి సపరివారంగా పొలంపాటుకి బయలుదేరాడు. రాజపురోహితుడు శతానందుడు భూమిపూజను వేదమంత్రాల సహితంగా నిర్వహిస్తున్నాడు. రాజగురువు యాజ్ఞవల్క్యమహర్షి ఆధ్వర్యంలో క్రతువు నడుస్తున్నది. సాక్షాత్తూ కైలాసం నుంచి దిగివచ్చిన నందులజత బంగరుకాడి మెడమీద ధరించి వున్నాయి. ప్రజల జయజయధ్వానాల నడుమ తన కర్రుతో గని గడ్డని చీలుస్తూ నాగలిదుంప ముందుకు సాగుతోంది. జనకుడు పగ్గాలను సభక్తికంగా చేతపట్టి నడిపిస్తున్నాడు. మంగళవాద్యాలు, మంత్రోచ్చారణలు మిన్నంటుతున్నాయి. నేలని చాళ్లు చాళ్లుగా చీలుస్తూ నాగలికర్రుని నడిపిస్తున్నాయి ఆ నందులు. పుడమితల్లికి పురిటినొప్పులు స్ఫురింపించాయి. సర్వత్రా ఆశ్చర్యం ! ఆ ఆశ్చర్యం పేరు సీత. అది జనకమహారాజు జీవితంలో అసలుసిసలు ఏరువాక. ద్వాపరయుగంలో గోవర్ధనగిరికి పూజలు చేసి మొక్కడం రివాజుగా వుండేది. పాడిపంటలకు ఆ కొండే అండగా నమ్మేవారు. ఆ నమ్మకం పేరు ఏరువాక. బలరాముడు హలాయుధాన్ని చేపట్టి, రైతే రాజని అనునిత్యం గుర్తు చేసేవాడు.

యుగాలు మారిపోయాయి. ఇప్పుడు నాగలి, కాడి, మేడి అంటే రైతులు కూడా తడబడతారు. "ముక్కు కోటేరేసినట్టుంటుంది" అనేది అందమైన ముక్కుకి ఒకనాటి ఉపమానం. ఇప్పుడూ నేలను దున్నుతారు. అందుకు యంత్రాలు వచ్చాయి. మంచిదే. అయితే, ఏరువాకలు మరుగున పడక్కర్లేదు. దిగుమతి చేసుకున్న ఎన్నో దినోత్సవాలను అనుకరించి అత్యుత్సాహంగా జరుపుకుంటున్నాం. వ్యాపార సంస్కృతిలో కొట్టుకుపోతున్నామని తెలిసి కూడా వారానికోరోజు రకరకాల పేర్లతో వచ్చి మురిపిస్తూ వుంటుంది. మనది వ్యవసాయదేశం. నిజానికి ఏడాదికొకరోజు ఏరువాకని జరుపుకోవడం చాలా అవసరం. ఆనాటి అరకలతో నేలని దున్నాలని కాదు. ఆధునిక మార్గాలు వచ్చినా "దున్నటం" మారదు. మగ్గాలు మూలపడి మరమగ్గాలు వచ్చినా పడుగుపేకలు మారవు. ఈ ప్రస్తావన ఒక్క ఏరువాకకే పరిమితం కాదు. ఎన్నో సత్సాంప్రదాయాలను విస్మరించి, కొత్తవాటిని భుజాన వేసుకుని మోస్తున్నాం. మన ప్రాథమిక అవసరం తిండి... పంటరైతుల పండగ ఏరువాక. ఏరువాక సవ్యంగా వుంటే సంక్రాంతి సవ్యంగా వుంటుంది. ఏడాదిపొడుగునా గాదెలు నిండుగా వుంటాయి. ప్రతి చిన్న సందర్భానికి అతిగా స్పందించే ప్రసారమాధ్యమాలు యిలాంటి వాటికి కూడా చలించాలి. చైతన్యానికి దోహదపడాలి. అప్పుడు నేలతల్లి పరవశిస్తుంది. నవధాన్యాలతో దీవిస్తుంది.

శ్రీరమణ

# తొలి పలుకు

**మా**నవ సృష్టిలో పుస్తకం వంటి ఉపయుక్తమైన గొప్పవస్తువు మరొకటి లేదనిపిస్తుంది. చదివే కళ్లకు మనసుంటే, మహాకవుల ప్రతి అక్షరం ఒక దివిటీ. ప్రతి పేజి ఒక పాలపుంత.

పొద్దున్నే లేవగానే నా పుస్తకాల దొంతర్లని చూసుకుంటాను. కొన్నింటి వెన్ను నిమిరి పరవశిస్తాను. రాత్రి చదివీ చదవక, చదువుతూ చదువుతూ కంటికి నిద్ర కమ్మినపుడు, చేతిలో పుస్తకాన్ని బోర్లా విప్పి అలాగే గుండెల మీద మూసి పెడతాం. అప్పడా పుస్తకం వొద్దికగా నిద్రపోతున్న పసిబిడ్డలా వుంటుందన్నారు విశ్వనాథ. ఔను, పసివాళ్లని గుండెల మీద పడుకోబెట్టుకోడం ఒక నులివెచ్చని అనుభవం! మృదువైన చర్మపు అడ్డుగోడకి అటూ యిటూ కొత్తనెత్తుటి వురవడి, పాత ప్రసరణల వొరవడి. అదొక వైవిధ్యభరిత జుగల్‌బంది. ఎప్పడైనా ఏ వేమన శతకమో ఆ దొంతరలో చిక్కుకుంటుంది. దాని పేజీల మధ్య నెమలీక, దానికి మేతగా పెట్టిన తాటిపువ్వారంతో సహా కనిపిస్తుంది. ఆనాటి అమాయకత్వాలు, వాటి వెంట ఎన్నో పిల్లచేష్టలు వీడివడిగా ఆ నెమలికన్ను చూపిస్తుంది - కాలింగ్ బెల్లో ఏ టెలిఫోన్ రింగో నన్ను కుదిపేదాకా.

## వచ్చే సంచికలో ......

- పోటీలో ఎంపికైన ప్రచురణ వ్యాసం : ఈ దశాబ్ది **(2000-2009)** తెలుగు కథల్లో శైలి-భాష, యాస. ... విహారి
- రచయిత్రుల కథానికలలో భాషాపరిణామము ... శీలా సుభద్రాదేవి
- "కథకి నీరాజనం" జాబితాలోంచి ఎంపికైన కథలు - 4

**ఇంకా యితర శీర్షికలు.**


# సాహితీ స్రవంతి

మే-జూన్, 2011


# తరంగాలు


- ❖ లేఖాస్రవంతి 5
- ❖ కవర్ స్టోరీ : జినవల్లభముని ... రవికృష్ణ 6
- ❖ పద్మశ్రీ ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు 'ముఖాముఖి' ... సం॥ 11
- ❖ గురజాడ వెంకట అప్పారావు ... డా॥ పోరంకి దక్షిణామూర్తి 16
- ❖ అన్నమయ్య సంకీర్తనల్లో ... ... డా॥ యం. గోవిందస్వామి నాయుడు 24
- ❖ మహరాజూ యువరాజూ (కథా కస్తూరి) ... ముళ్లపూడి వెంకటరమణ 28
- ❖ తెలుఁగువారెవరు? ... వేదము వేంకటరాయ శాస్త్రి 36
- ❖ ఆరుద్రకి నచ్చిన పద్యాలు ... 41
- ❖ రాయలసీమ ప్రజానిస్వానం శ్రీ సాధనపత్రిక ... రావినూతల శ్రీరాములు 42
- ❖ సామాజిక విప్లవకారుడు... ... డా॥ వెలగా వెంకటప్పయ్య 44
- ❖ సాత్త్విక కర్త (నవపారిజాతం) ... గుమ్మా నిత్యకళ్యాణమ్మ 52
- ❖ ప్రతాపరుద్రీయము-సమకాలీన జాతీయ చైతన్యం ... డా॥ వి. త్రివేణి 56
- ❖ 'పొగడపూలు' .. 62
- ❖ జై జై లు! (అలనాటి కవిత) ... శిష్ట్లా ఉమామహేశ్వరరావు 64
- ❖ మా మేస్టారు : బ్రాహ్మీమయమూర్తి ... ... డా॥ ఆర్. అనంతపద్మనాభరావు 66
- ❖ జనం కోసం రాద్దాం కవిత్వం (కొత్త కవిత) ... పాయసం సుబ్రహ్మణ్య మహర్షి 68
- ❖ సమీక్షా స్రవంతి 71
- ❖ పద్య స్రవంతి 75



'సాహితీ స్రవంతి'లో ప్రచురించిన రచనలు ఆయా రచయితల అభిప్రాయాలు మాత్రమే. సి.పి. బ్రౌన్ అకాడమి వాటితో విధిగా ఏకీభవించాలన్న నిబంధన లేదు.



సాహితీ స్రవంతి
సి.పి. బ్రౌన్ అకాడమి, 53, నాగార్జున హిల్స్, పంజగుట్ట, హైదరాబాద్ - 500 082. (ఇండియా)